నిందితున్ని కఠినంగా శిక్షించాలి

• మేయర్ భర్తపై దాడి దారుణం • ఇన్‌చార్జి సీపీ, ఏసీపీకి వినతిపత్రాలు అందజేత

ఇన్‌చార్జి సీపీకి వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు నాయకులు, ఏసీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

వినాయక్‌నగర్, నవంబర్ 19: మేయర్ నీతూకిరణ్ భర్త శేఖర్‌పై దాడిచేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. ఈ మేరకు ఇన్‌చార్జి సీపీ సింధూశర్మను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. దళిత నాయకుల ఎదుగుదలను చూసి ఓర్వలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు బూర్లుల వెంకటేశ్వర్లు, ఎడ్ల నాగరాజు, అలుక కిషన్, అంగరి ప్రదీప్, నీలగిరి రాజు, నాంది వినయ్, స్వామి దాస్, సుశీల్ కుమార్, దేవీదాస్, బాలరాజ్ తదితరులు ఉన్నారు.

ఏసీపీకి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నేతలు..

నిందితుడిని శిక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, ఎస్సీ, బీసీ, విద్యార్థి విభాగం అధ్యక్షులు నీలగిరి రాజు, గాండ్ల లింగం, రంగు సీతారాం, నాయకులు కరిపె రాజు, చింతకాయల రాజు, పరమేశ్వర్, అగ్గ సంతోష్, మాకు రవి, భూపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలి..

డిచ్‌పల్లి, నవంబర్ 19: మేయర్ నీతూకిరణ్ భర్త శేఖర్‌పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ నాయకుడు పాశం కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గిరిజనులపై దాడి అమానుషం..

ధర్పల్లి, నవంబర్ 19: లగచర్లలో గిరిజనులపై దాడి అనుమానుషమని, అర్ధరాత్రి అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల కార్యదర్శి, ఏఐబీఎస్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దరావత్ గోపాల్‌నాయ్ అన్నారు. ధర్పల్లిలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గిరిజనులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. గిరిజనుల భూములను లాక్కోవాలని చూడడం బాధాకరమన్నారు. జైల్లో ఉన్న గిరిజనులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులపై దాడులను ఆపకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

గర్భిణులు యోగా చేయాలి

ధర్పల్లి, నవంబర్ 19: గర్భిణులు యోగా చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని మండల వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, యోగా శిక్షకుడు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో గర్భిణులతో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి యోగాపై పలు సూచనలు చేశారు. గర్భిణులు యోగాచేయడం ద్వారా సుఖ ప్రసవంతోపాటు పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సమావేశంలో ఆయూష్ ఫార్మాసిస్ట్ మురళి, ఆరోగ్య సూపర్‌వైజర్ భూలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాల్లో ముళ్ల పొదల తొలగింపు

రుద్రూర్, నవంబర్ 19: వర్ని మండలంలోని కోటయ్య క్యాంపులో ఉన్న ఆశ్రమ పాఠశాల పరిసర ప్రాంతాల్లో ముళ్ల పొదలను గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం తొలగించారు. పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో శుభ్రం చేసి, విద్యార్థులకు సౌకర్యంగా తయారుచేశారు.

నారుమడులు సిద్ధం

నారుమడిని సిద్ధం చేస్తున్న రైతు

చందూర్, నవంబర్ 19: మండలంలో కోతలు పూర్తిచేసిన రైతులు యాసంగి సాగు కోసం నారుమడులను సిద్ధం చేసుకుంటున్నారు. వారం, పది రోజుల్లో నాటు వేయనున్నారు. ముందస్తు నాటుతో అకాల వర్షాల బారిన పడకుండా పంటలను కాపడుకునే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నారు.

మైనర్‌ను పెండ్లాడిన వ్యక్తిపై కేసు

వినాయక్‌నగర్, నవంబర్ 19: నగరంలోని త్రి టౌన్ ఏరియాలో ఓ వ్యక్తి ఈనెల 17న మైనర్‌ను వివాహం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ అధికారులు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులు సమన్వయంతో సర్వే పూర్తిచేయాలి

అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మహతో

పొతంగల్, నవంబర్ 19: అధికారులు సమన్వయంతో పని చేస్తూ సర్వేను పూర్తిచేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. పొతంగల్ జీపీలో ప్రత్యేకాధికారి, ఎంపీవో చందర్‌తో ఆయన మంగళవారం మాట్లాడారు. ప్రతి ఇంటినీ సందర్శించి ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం జడ్పీ పాఠశాలను సందర్శించి, విద్యార్థులు మెరుగైన బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈవో శంకర్ తదితరులు ఉన్నారు.

వైద్యారోగ్య శాఖ మంత్రిని కలిసిన వైద్యులు

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైద్యులు

ఖలీల్‌వాడి, నవంబర్ 19: రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో పలువురు వైద్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో ప్రొఫెసర్ కోదండరాం జనవిజ్ఞాన దర్శిని బాధ్యుడు టి.రమేశ్, వైద్యులు వెంకట్ రెడ్డి, పూల్గం మోహన్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, నవంబర్ 19: నిజామాబాద్ అర్బన్‌లో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం అందజేశారు. మొత్తం 84మందికి రూ.25లక్షల65వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యకర్తలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

సారంగాపూర్, నవంబర్ 19: తమ గ్రామ పంచాయతీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆకుల కొండూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. ఈమేరకు క్యాంప్ కార్యాలయంలో వారు ఎమ్మెల్యేను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. కస్తూర్బా బాలికల విద్యాలయం, మహాలక్ష్మి మందిరం చుట్టూ ప్రహరీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, లిఫ్ట్ మోటర్లు చోరీకి గురయ్యాయని, కొత్త మోటర్లు బిగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. వీడీసీ అధ్యక్షుడు గణేశ్, కార్యదర్శి దేవీదాస్, సభ్యులు భోజన్న, సుమన్, నాగయ్య, సతీశ్, నారాయణ తదితరులు ఉన్నారు.

'ఉద్యమాలతో కేంద్రం మెడలు వంచుతాం'

మాట్లాడుతున్న ఏఐపీకేఎస్ నాయకులు

సిరికొండ, నవంబర్ 19: దేశవ్యాప్త ఉద్యమాలతో కేంద్రం మెడలు వంచుతామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. మండలంలోని గడ్కోల్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్త నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రామకృష్ణ, దామోదర్, సాయి రెడ్డి, రమేశ్, కిశోర్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, రామన్న, ఆశీష్, నాగన్న, లింబన్న తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జన గోడప్రతుల ఆవిష్కరణ

డిచ్‌పల్లి, నవంబర్ 19: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహగర్జన పోస్టర్లను డిచ్‌పల్లిలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు విజయ్, రాజేందర్ మాట్లాడుతూ.. సింహగర్జనకు మాలలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కో-కన్వీనర్లు లక్ష్మణ్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి..

ఖలీల్‌వాడి, నవంబర్ 19: సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. నిజామాబాద్‌లో ఆయన మాట్లాడారు. అనంతరం దాడిలో గాయపడిన దండు శేఖర్‌ను దవాఖానలో పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్వయం పాలన

ధర్పల్లి, నవంబర్ 19: మండలంలోని ధనంబండా తండా ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు కలెక్టర్, డీఈవో, ఎంఈవో, హెచ్ఎం, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

డిచ్‌పల్లి, నవంబర్ 19: తెలంగాణ యూనివర్సిటీలో మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం గ్లోబల్ ఎంటర్ప్రిషిప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ యాదగిరి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని, భవిష్యత్తులో కొత్త ఆలోచనలతో మంచి వ్యవస్థాపకులుగా మారాలని సూచించారు. ఆచార్య ఆరతి మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యాపార మెళుకువలు నేర్చుకోవాలన్నారు. ధర్మేంద్ర కిరణ్, ఆరుగొండ రవి, మోహన్ పాల్గొని తమ వ్యాపార అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో కిరణ్ రాథోడ్, అకోక్ తదితరులు పాల్గొన్నారు.

24న కార్తీక వనభోజనాలు

సుభాష్‌నగర్, నవంబర్ 19: నగరంలోని బోర్గాం లక్ష్మీగణపతి ఆలయంలో 24వ తేదీన కార్తీక వన భోజనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ దేశ్‌ముఖ్, రొట్టె సురేశ్ తెలిపారు. వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా 70ఏండ్లు పైబడిన దంపతులను సత్కరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం కోశాధికారి పొల్కల్ రమేశ్, అప్పాల కిష్టయ్య, ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీల్లో గోల్డ్‌మెడల్

డిచ్‌పల్లి, నవంబర్ 19: మండలంలోని సుద్దపల్లి టీజీడబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు నిర్మల్‌లో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ అండర్-17 పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించారు. విద్యార్థినులు సాత్విక, శ్రావిక, సాన్వీ, కీర్తన, వర్షిణీలను ప్రిన్సిపాల్ నళిని అభినందించారు. వారిని వైస్‌ప్రిన్సిపాల్ స్వప్న, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వనిత, ఫిజికల్ డైరెక్టర్ జ్యోత్స, పీఈటీ శ్రీలత, అకాడమీ కోచ్ మౌనిక, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రేపు కులగణనపై సదస్సు

ఖలీల్‌వాడి, నవంబర్ 19: ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వేపై 21న గురువారం కుల గణన సర్వేపై సదస్సును నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. మంగళవారం ఆయన నగరంలో విలేకరులతో మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, గంగాధర్, సంతోష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడులను అరికట్టాలి

ఖలీల్‌వాడి, నవంబర్ 19: మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూపరాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాఖ్య జిల్లా సమావేశాన్ని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమయ్య, సుధాకర్, జయమ్మ, రేవతి, లలిత, పవిత్ర, సావిత్రి, భారతి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులను విడుదల చేయాలి

మాట్లాడుతున్న బంజారా సేవా సంఘం నాయకులు

భీమ్‌గల్, నవంబర్ 19: లగచర్లలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన గిరిజనులను విడుదల చేయాలని నియోజకవర్గ బంజారా సేవా సంఘ్ నాయకుడు బాదావత్ శర్మానాయక్, భీమ్‌గల్, కమ్మర్‌పల్లి, రుద్రంగి మండలాల అధ్యక్షులు మాలావత్ ప్రకాశ్‌నాయక్, దేగావత్ తిరుపతినాయక్ రామవత్ తుక్కాజీనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో గిరిజనులపై అరాచకాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గిరిజన రైతులను విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో బంజారా సేవా సంఘం నాయకులు భూక్యా బాబూలాల్ నాయక్, వెంకటేశ్ నాయక్, సంతోష్‌నాయక్, ఎంజినాయక్, ప్రకాశ్‌నాయక్, జైరాం శ్రీనివాస్‌నాయక్, జబ్రూనాయక్ పాల్గొన్నారు.

త్వరలో రైతులకు రూ.500 బోనస్

ఎడపల్లి, నవంబర్19: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఇధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ... రైతులకు కొన్ని జిల్లాల్లో సన్నధాన్యం విక్రయించిన రైతులకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలోనూ త్వరలో ప్రభుత్వం రూ.500 చెల్లిస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. వరి కొయ్యలను కాల్చకుండా కుళ్లించి దానినే ఎరువుగా వాడుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్, ఏవో సిద్ది రామేశ్వర్, ఏఈవో జ్యోతి, శ్రీహరి, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, రైతులు బంజ కామప్ప, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా వేసిన పైపుల తొలగింపు

అక్రమంగా వేసిన పైపులను తొలగిస్తున్న దృశ్యం

నవీపేట,నవంబర్ 19: మండల కేంద్రంలోని అంగడి బజార్ పోస్టాఫీసు స్థలంలో అక్రమంగా వేసిన పైపులను మంగళవారం తొలగించినట్లు ఎంపీవో రామకృష్ణ, జీపీ కార్యదర్శి రవీందర్ నాయక్ తెలిపారు. ఈ నెల 17న రాత్రి నవీపేటకు చెందిన కాంప్లెక్స్ యజమాని ఆఫ్రోజ్ పోస్టాఫీస్ స్థలాన్ని కబ్జా చేసి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసుకున్నాడని అన్నారు. ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌కు ఆదేశాల మేరకు ఎంపీవో రామకృష్ణ, కార్యదర్శి రవీందర్ నాయక్ సోమవారం కబ్జా స్థలాన్ని పరిశీలించారు. పైప్‌లైన్‌ను రెండు రోజుల్లో తొలగించాలని కబ్జాదారుడు ఆఫ్రక్షజ్‌కు గడువు ఇవ్వగా మంగళవారం తొలగించాడని పేర్కొన్నారు.

దూపదీపం సెట్ల అందజేత

నవీపేట, నవంబర్ 19: మండలంలోని యంచ గ్రామంలో మోక్ష ధర్మ, దాన ధర్మ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ దేవతుల ఆలయాలకు 15 దూపదీపం సెట్లను నిర్వాహకులు పంపిణీ చేశారు. ఏటా కార్తీక మాసంలో గ్రామ దేవతుకలు ట్రస్టు ఆధ్వర్యంలో దూపదీపం కిట్లను అందజేస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు, గ్రామ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

దూపదీపం సెట్‌ను అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లిలో చెక్కులను అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

మోర్తాడ్, నవంబర్ 19: కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మార్కెట్‌కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, ముత్యాల రాములు పంపిణీ చేశారు. మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఉప్లూర్, కోనాసముందర్, నర్సాపూర్, బషీరాబాద్ గ్రామాలకు చెందిన 40 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు రవీందర్, శ్రీనివాస్, ప్రదీప్, రాజేంద్రప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మొరం రోడ్డు పనులు ప్రారంభం

రెంజల్, నవంబర్ 19: మండలంలోని బాగేపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న మొరం రోడ్డు పనులను మాజీ ఎంపీపీ మోబిన్‌ఖాన్, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. చావిడి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ వ్యవసాయ పొలం దారి వరకు మంజూరైన మొరం రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం రూ.11వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత మహిళ ఉమకు అందజేసినట్లు మాజీ ఎంపీపీ మోబిన్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అగంటి సురేందర్‌గౌడ్, జావిదుద్దీన్, గుజ్జుల సాయిరెడ్డి, మండల నాయకులు సాయిబాబాగౌడ్, సాయిలు, విఠల్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో ఆనంద్‌రావు

ఏర్గట్ల, నవంబర్ 19: మండల కేంద్రంలోని కేజీబీవీని ఎంఈవో ఆనంద్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, మరుగుదొడ్లు, వంట గది తనిఖీ చేశారు. అనంతరం తరగతి గుదులు పరిశీలించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థినులకు వివారించారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎంఈవో వెంట పాఠశాల ఎస్‌వో సుంకరి సంధ్య ఉన్నారు.

ఎస్సారెస్పీకి స్వల్పంగా పెరిగిన ఇన్‌ఫ్లో

మోర్తాడ్, నవంబర్ 19: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ నుంచి స్వల్పంగా ఇన్‌ఫ్లో పెరిగింది. మంగళవారం ప్రాజెక్ట్‌లోకి 1005 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు)కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 1091అడుగులు (80.501టీఎంసీలు)నీటినిల్వ ఉన్నది. ప్రాజెక్ట్ నుంచి 100 టీఎంసీలు కాకతీయ కాలువకు, 200 టీఎంసీలు సరస్వతీ కాలువకు, 231టీఎంసీలు మిషన్ భగీరథకు విడుదల చేస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే వేముల పరామర్శ

దవాఖానలో చికిత్స పొందుతున్న రాజారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మోర్తాడ్, నవంబర్ 19: అనారోగ్యంతో నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న కమ్మర్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాజారెడ్డిని మంగళవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు పిప్రి విద్యార్థిని

ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్మూర్‌టౌన్,నవంబర్19: జాతీయ స్థాయి ఉషా పోటీలకు మండలంలోని పిప్రి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్ఎం విశ్వనాథ్ మంగళవారం తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉషా పోటీల్లో పిప్రి విద్యార్థులు అస్మిత, వైష్ణవి, విష్ణు పాల్గొన్న ప్రతిభ చూపారని హెచ్ఎం తెలిపారు. అస్మిత జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. బాలిక పంజాబ్‌లో డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

విధుల్లోకి తీసుకోవాలని నిరసన

బాల్కొండ, నవంబర్ 19: తనను విధుల్లోకి తీసుకోకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ బోదేపల్లి అక్బర్ మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టాడు. గతంలో వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు బహిష్కరించి ఆందోళనలు చేపట్టారని అందులో తాను కూడా ఒకరినని పేర్కొన్నాడు. గతంలో అధికారులు అందరినీ విధుల్లోకి తీసుకున్నారని, తనను తీసుకోవడం లేదని వాపోయాడు.

నేడు హిందూ చైతన్య రథయాత్ర

భీమ్‌గల్, నవంబర్ 19: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో విభాగమైన ధర్మ జాగరణ సమితి, తెలంగాణ విశ్వహిందూ పరిషత్ భీమ్‌గల్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో హిందూ చైతన్య రథయాత్రను నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లింబాద్రి గుట్ట నుంచి ఈ యాత్రను ప్రారంభిస్తారు. ప్రతి ఊరిలో ఈ రథయాత్ర గంటపాటు నిర్వహించనున్నారు. హిందువులు హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-338964

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉపాధ్యాయుడికి పూర్వవిద్యార్థుల సన్మానం

కందకుర్తిలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

రెంజల్, నవంబర్ 19: మండలంలోని కందకుర్తి జడ్పీ ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయడిని మంగళవారం పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. బిచ్కుంద మండలం హస్గూల్ జడ్పీ ఉర్దూ మీడియంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు బదిలీపై వెళ్తున్న కందకుర్తి పాఠశాల ఉపాధ్యాయుడు జాకీర్ హైమద్‌కు జ్ఞాపిక బహూకరించి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం అబ్దుల్‌కరీం, ఇలియాస్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, భూమి ఇవ్వాలి

బాల్కొండ, నవంబర్ 19: ప్రభుత్వం పేదలకు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అందించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు సోమవారం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ పార్టీ నాయకులు మురళి, రంజిత్ పాల్గొన్నారు.

భూమిపూజ..

బోధన్, నవంబర్19: బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో మంగళవారం మహాలక్ష్మి ఆలయ ఆవరణలో గదుల నిర్మాణానికి గ్రామస్తులు భూమిపూజ చేశారు. మహాలక్ష్మి మందిరం ఆవరణలో గదుల నిర్మాణానికి గ్రామానికి చెందిన